

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్త్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకింతం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

' గాయత్రి '

(గత సంచిక నుంచి కొనసాగింపు)

XXXV

II. 113. *vâlam, âwo hamâre geh re*

MY body and my mind are grieved for the want of Thee;
O my Beloved! come to my house. {p. 83}
When people say I am Thy bride, I am ashamed; for I have not touched Thy heart with my heart.
Then what is this love of mine? I have no taste for food, I have no sleep; my heart is ever restless within doors and without.
As water is to the thirsty, so is the lover to the bride. Who is there that will carry my news to my Beloved?
Kabîr is restless: he is dying for sight of Him.

'నీకై' పరితపిస్తోంది
నా తనువూ మనసూ
'ప్రియా', నా ఇంటికి రా
నేను నీ ప్రియురాలినని ప్రజలంటుంటే
నాకు సిగ్గవుతోంది
నీ హృదయాన్ని నా ఎదతో స్పృశించనేలేదు
ఇదెలాంటి ప్రేమంటే
ఆహారం రుచించదు, నిదుర రాదు
హృదయం అవిశ్రాంతమౌతోంది
దాహార్తికి మంచినీటికై తపించినట్టుగా
'ప్రియుని'కై ప్రియురాలి తపన
'ప్రియుని'కి సందేశమందించే దెవరు
'అతని' దర్శనానికై కబీరు ప్రశాంతత లేక అలమటిస్తున్నాడు

★★★★

## XXXVI

II. 126. *jâg piyârî, ab kân sowai*

O FRIEND, awake, and sleep no more!

The night is over and gone, would you lose your day also?

Others, who have wakened, have received jewels; {p. 84}

O foolish woman! you have lost all whilst you slept.

Your lover is wise, and you are foolish, O woman!

You never prepared the bed of your husband:

O mad one! you passed your time in silly play.

Your youth was passed in vain, for you did not know your Lord;

Wake, wake! See! your bed is empty: He left you in the night.

Kabîr says: "Only she wakes, whose heart is pierced with the arrow of His music."

ఓ సఖా! మేలుకో, నిదురించకిక
రేయి ముగించుకొని వెళ్ళింది
పగటిని కూడా కోల్పోతావా ఏమి?
మేల్కొన్న వారు రత్నాలు పొందారు
ఓ మూర్ఖురాలా!
నిదురలో అన్నీ కోల్పోయావు
పతికి శయ్య సిద్ధంచేయనే లేదు
ఓ పిచ్చిదానా!
అర్ధంలేని ఆటలలో సమయం గడిపావు
నీ యవ్వనం వృథా, ప్రభువును ఎరుగనే లేదు
లే! లే! చూడు, నీ శయ్య శూన్యం
రాత్రి నిన్ను విడిచి వెళ్ళాడతడు
కబీరు అంటాడు
"ఎవరి హృదయంలో అతని గీతాబాణం గుచ్చుకొందో
ఆమె మాత్రం మేల్కొంటుంది"

★★★

## XXXVII

I. 36. *sûr parkâs', tanh rain kahân pâïye*

WHERE is the night, when the sun is shining? If it is night, then the sun withdraws its light. Where knowledge is, can ignorance endure? {p. 85} If there be ignorance, then knowledge must die.
If there be lust, how can love be there? Where there is love, there is no lust.

Lay hold on your sword, and join in the fight. Fight, O my brother, as long as life lasts.
Strike off your enemy's head, and there make an end of him quickly: then come, and bow your head at your King's Durbar.
He who is brave, never forsakes the battle: he who flies from it is no true fighter.
In the field of this body a great war goes forward, against passion, anger, pride, and greed:
It is in the kingdom of truth, contentment and purity, that this battle is raging; and the sword that rings forth most loudly is the sword of His Name. {p. 86}
Kabîr says: "When a brave knight takes the field, a host of cowards is put to flight.
It is a hard fight and a weary one, this fight of the truth-seeker: for the vow of the truth-seeker is more hard than that of the warrior, or of the widowed wife who would follow her husband.
For the warrior fights for a few hours, and the widow's struggle with death is soon ended:
But the truth-seeker's battle goes on day and night, as long as life lasts it never ceases."

సూరీడు వెలుగతుండగా రేయి ప్రసక్తి ఎక్కడ
రాత్రి కాగానే, రవి వెలుగు ఉపసంహారం
జ్ఞానం ఉన్నచోట అజ్ఞానానికి తావేది
అవిద్యా ప్రకటనంతో జ్ఞానం ఉనికి ముగిసినట్టే
కామం జనితమైతే ఆరాధన మృగ్యం
ప్రేమ ఉద్భవిస్తే కామానికి ఉనికేలేదు
కరవాలం చేపట్టి సమరానికి ఉరుకు
యుద్ధం చేయి సోదరా జీవితం ముగిసేవరకు
తల తుంచి శత్రుక్షయం చేసి
నీ ప్రభువు పాదాల మోకరిల్లు
సమరాన్ని లెక్కచేయని వాడే ధీరుడు
పారిపోయే వాడు భీరువు
కామ, క్రోధ, మద, మాత్సర్యాలపై
మహా సంగ్రామం శరీర క్షేత్రంలో
ఇది సత్యం, సంతృప్తి, అమలత్వపు సామ్రాజ్యం
రణరంగపు పోరులో ఆతని నామ కరవాలం
అప్రతిహతంగా ధ్వనిస్తోంది
కబీరు అంటాడు
“ధీరుడైన రాజు యుద్ధ భూమిలో ప్రవేశిస్తే
పిరికి మూకలు పలాయనం
యోధుని పోరు కన్నా,
విగతజీవుడైన పతిని అనుగమించే సతి కన్నా,
నిజ సాధకుని సమరమే బహుకష్టం
వీరుని పోరు కొద్ది గంటలే,
మృత్యువుతో సతి పోరాటం త్వరగా ముగిసేదే
కాని, నిజ సాధకుని పోరాటం
జీవించినంత కాలం
రేయీ పగలు నిరంతరాయంగా”

★★★

## XXXVIII

I. 50. *bhram kâ tâlâ lagâ mahal re*

THE lock of error shuts the gate, open it with the key of love: Thus, by opening the door, thou shalt wake the Beloved. {p. 87}
Kabîr says: "O brother! do not pass by such good fortune as this."

తాళం పొరపాటుకు ద్వారం మూతపడింది
ఆరాధనా కీలుతో తెరు
అలా తెరుచుకోగానే ద్వారం,
నీ ప్రియుణ్ణి మేల్కొల్పు
కబీరు అంటాడు
"సోదరా, ఇలాటి మంచి అవకాశం పోగొట్టుకోకు"

## XXXIX

I. 59. *sâdho, yah tan thâth tanvure ka*

O FRIEND! this body is His lyre; He tightens its strings, and draws from it the melody of Brahma.
If the strings snap and the keys slacken, then to dust must this instrument of dust return:
Kabîr says: "None but Brahma can evoke its melodies."

ఓ మిత్రమా, ఈ శరీరం అతని వీణ
తంత్రులు సవరించి
బ్రహ్మ మాధుర్యరాగాలాలపిస్తాడు
తీగలు తెగినా, మీటలు సడలినా
మట్టితో చేసిన వాయిద్యం మన్నులో కలుస్తుంది
కబీరు అంటాడు
"మాధుర్యాలు పలికించడం బ్రహ్మకు తప్ప అన్యులకు అసాధ్యం "

★★★

## XL

I. 65. *avadhû bhûle ko ghar lâwe*

HE is dear to me indeed who can call back the wanderer to his home. In the home is the true union, in the home is enjoyment of life: why should I forsake my home and wander in the forest? {p.88} If Brahma helps me to realize truth, verily I will find both bondage and deliverance in home.

He is dear to me indeed who has power to dive deep into Brahma; whose mind loses itself with ease in His contemplation.

He is dear to me who knows Brahma, and can dwell on His supreme truth in meditation; and who can play the melody of the Infinite by uniting love and renunciation in life.

Kabîr says: "The home is the abiding place; in the home is reality; the home helps to attain Him Who is real. So stay where you are, and all things shall come to you in time."

నాకిష్టం
బాటసారిని అతనింటికి చేర్చే వాడంటే
గృహంలోనే నిజమైన యోగం, జీవితానందం
ఇల్లు విడిచి, అడవి కెందుకు పయనం
పరబ్రహ్మసాయంతో నిజం నాకెరుకైతే
నిజంగా, నా బంధమూ ముక్తీ పొందేది గృహంలోనే
నాకిష్టం
పరబ్రహ్మతత్త్వంలోకి లోతుగా దుమికేవారంటే
అతని విచారణలో తేలికగా మనసు పోగొట్టుకొనే వారంటే
నాకిష్టం
బ్రహ్మజ్ఞానంతో ధ్యానంతో పరమసత్యంలో వసించే వారంటే
జీవితంలో ఆరాధననూ, ముక్తినీ అనుసంధానించి
అనంతుని మాధురీ గానం పలికించేవారంటే
కబీరు అంటాడు
"గృహమే నిజ నివాస స్థానం, సత్స్వరూపాన్ని ఎరుకపరచే స్థానం.
అందుకే, నీ వున్నచోటే నిలు.
కాలానుగుణంగా, సర్వమూ నీ చెంతకే."

(కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS